



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.


ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231



సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ సోమవారం 24, మార్చి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-

# వేసవి వచ్చేస్తోంది..
# విద్యార్థులు జాగ్రత్త.!

- రోజుకు రెండు లీటర్ల నీళ్లు తాగాలి
- తక్కువ నీళ్ళు తాగడంతో డీ హైడ్రేషన్‌కు గురవుతూ..
- నీళ్ళు బాగా తాగే విధంగా ఉపాధ్యాయులు చూడాలి
- వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలి
- ఎండలో పనిచేసే వాళ్ళు నాలుగు లీటర్లు తాగాలి...?

పాఠశాలలలో విద్యార్థులు శరీరానికి అవసరమైన మంచినీళ్లు త్రాగడం లేదు. పాఠశాలకు వెళ్లిన నుంచి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చే సమయం వరకు ఒక వాటర్ బాటిల్ నీళ్లు మాత్రమే తాగుతున్నారు. అధికంగా త్రాగుతే తరచూ మూత్రానికి వెళ్ళవలసి వస్తుందని... ఉపాధ్యాయులు తిడతారని,, తదితర కారణాలతో శరీర పరిణామాలకు అనుగుణంగా మంచినీళ్లు త్రాగడం లేరని తెలుస్తుంది. విద్యార్థులు రోజుకు సుమారుగా రెండు లీటర్ల నీళ్లు త్రాగినట్లయితే ఆరోగ్యంగా ఉంటారని వైద్యులు చెప్తున్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు వేసవిలో అధికంగా నీళ్లు త్రాగే విధంగా అవగాహనలు కల్పించాలని వైద్య అధికారులు కోరుతున్నారు.

ఎడిటర్ డా॥.అనిల్ కుమార్





# గ్రామాల్లో తాగునీటి సమస్య రావద్దు

- రాజీవ్ యువ వికాసంలోయువతకు ఉపాధి
- పరదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక
- ఉగాది నుండి సన్న బియ్యం పంపిణీ
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

అక్షర విజేత,హుస్నాబాద్

హుస్నాబాద్ రూరల్ హుస్నాబాద్ నియోజకవర్గంలోని మూడు జిల్లాల్లో ఉన్న ఏడు మండలాల్లో వేసవి కాలం దృష్ట్యా తాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్ ఐఓసీ కార్యాలయంలో సిద్దిపేట, కరీంనగర్ , హనుమకొండ జిల్లాల అడిషనల్ కలెక్టర్ లు ,జిల్లా, మండల స్థాయి అధికారులు ,పంచాయతీ సెక్రటరీ లతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు.


-మిగతా2లో


# దేశ జీడీపీకి, డీలిమిటేషన్‌కు ఏం సంబంధం?

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్





వివరాలు 2లో..


# ఆరెంజ్ ఆర్మీకి భారీ విక్టరీ



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ అద్భుత విజయంతో ఆరంభించింది. సొంత మైదానంలో చెలరేగి ఆడిన ఆరెంజ్ ఆర్మీ 44 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌ను మట్టికరిపించింది. యువకెరటం ఇషాన్ కిషన్(106 నాటౌట్) మెరుపు సెంచరీతో గర్జించగా.. గత సీజన్ ఫామ్ కొనసాగిస్తూ ట్రావిస్ హెడ్(67) ఊచకోత కోశాడు. భారీ ఛేదనలో సిమర్‌జీత్ సింగ్ దెబ్బకు కష్టాల్లో పడిన ప్రత్యర్థిని కమిన్స్ సేన కట్టడి చేసింది. సంజూ శాంసన్(66), ధ్రువ్ జురెల్(70)లు పోరాడినప్పటికీ రాజస్థాన్ ఓటమిని తప్పించలేకపోయారు.

అక్షర విజేత, హైదరాబాద్:

# ఏప్రిల్ 28న కెనడా పార్లమెంట్ ఎన్నికలు.!

అక్షర విజేత, కెనాడా:



కెనడా ప్రధానమంత్రిగా మార్క్ కార్నీ ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిన విషయమే. అయితే కెనడాలోని 338 పార్లమెంటు స్థానాలకు వచ్చే నెల 28న ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఈ మేరకు కొత్త ప్రధాని కార్నీ త్వరలోనే ప్రకటన విడుదల చేయొచ్చని సమాచారం. ప్రధాని కార్నీ కెనడా రాజధాని ఒట్టావా నుంచి బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యారు. లిబరల్ పార్టీ శనివారం ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. కొత్త నాయకత్వం ఏర్పడిన తర్వాత గ్లోబల్ న్యూస్ నిర్వహించిన పోల్ సర్వేల్లో ఓటర్లు అధికార పార్టీ వైపు మొగ్గు చూపుతున్నట్లు వెల్లడైంది. 42 శాతం మంది ఓటర్లు లిబరల్ పార్టీకి మద్దతివ్వగా.. 36 శాతం మంది కన్జర్వేటీవ్‌కు అనుకూలంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో పీఎం కార్నీ ముందస్తు ఎన్నికలకు సిద్ధమైనట్లు పలు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.


-మిగతా2లో


# ఇందిరమ్మ రాజ్యంలో రైతన్న గుండెల్లో గునపం పోటు

- పెట్టెలో ఓట్లు పడ్డాయ్... జేబులో నోట్లు పడ్డాయ్..
- అక్షరాల 420 అబద్దపు హామీలు
- కుటుంబంతో సంబంధం లేకుండా రుణమాఫీ చేయాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్


వివరాలు 2లో..




# అమెరికాలో కాల్పులు.. భారత్‌కు చెందిన తండ్రీ కుమార్తె మృతి

అక్షర విజేత, అమెరికా



అమెరికాలో ఓ దుండగుడు జరిపిన కాల్పుల్లో భారత్ కు చెందిన తండ్రీ కుమార్తె మృతిచెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వర్జీనియాలోని ఓ డిపార్ట్మెంటల్ స్టోర్ దుండగుడు కాల్పులకు తెగబడగా.. గుజరాత్ కు చెందిన తండ్రి ప్రదీప్ పటేల్, కుమార్తె ఊర్మి ప్రాణాలు కోల్పోయారు. కాల్పులకు పాల్పడిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ప్రదీప్ భార్య, కుమార్తెతో కలిసి ఆరేళ్ల క్రితం అమెరికాకు వెళ్లి అక్కడే స్థిరపడ్డారు.

# దక్షిణ కొరియా అడవుల్లో కార్చిచ్చు

అక్షర విజేత, హైదరాబాద్:



అమెరికాలోని అడవుల్లో కార్చిచ్చు రగలిన ఉదంతాలు మరువక ముందే ఇప్పుడు దక్షిణ కొరియా అడవుల్లో మంటలు చెలరేగాయి. మొత్తం 20కి పైగా అడవులు మంటల గుప్పిట్లో ఉన్నాయి. ఆగ్నేయ కొరియా ద్వీపకల్పంలో వ్యాపించిన మంటలు ఇతర ప్రాంతాలకు విస్తరిస్తున్నాయి. ఈ భారీ అగ్నిప్రమాదాల్లో ఇద్దరు అగ్నిమాపక సిబ్బంది మృతిచెందారు. దక్షిణ కొరియాలోని వివిధ ప్రాంతాలలో అడవుల్లో వ్యాపించిన మంటలను అదుపు చేయడానికి అగ్నిమాపక సిబ్బంది, సహాయక సిబ్బంది నిరంతరం ప్రయత్నిస్తున్నారు.

# వేసవి వచ్చేస్తోంది..



# విద్యార్థులు జాగ్రత్త..!

విద్యార్థులందరూ పాఠశాలలకు వాటర్ బాటిల్స్‌లలో త్రాగునీరు తీసుకుపోతుంటారు. కానీ ఆయా తరగతుల వయసుల వారీగా మంచినీళ్లు త్రాగడం లేరని తెలుస్తుంది. విద్యార్థులు తక్కువ నీళ్లు త్రాగడం మూలంగా డీహైడ్రేషన్‌కు గురవుతున్నారు. ఇతర రకాల వ్యాధుల బారిన పడుతున్నారు. రోజుకు రెండు లీటర్ల నీళ్లు త్రాగాలి. తరచూ నీళ్లు త్రాగకపోతే శరీర ఉష్ణోగ్రతలు సమతుల్యం దెబ్బతింటుంది. వేసవిలో విద్యార్థులు అధికంగా నీళ్లు త్రాగాలి.

- రోజుకు రెండు లీటర్ల నీళ్లు తాగాలి
- తక్కువ నీళ్ళు తాగడంతో డీ హైడ్రేషన్‌కు గురవుతూ..
- నీళ్ళు బాగా తాగే విధంగా ఉపాధ్యాయులు చూడాలి
- వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలి
- ఎండలో పనిచేసే వాళ్ళు నాలుగు లీటర్లు తాగాలి...?



### తక్కువ నీళ్లు తాగడంతో డిహైడ్రేషన్

నాలుగు నుంచి 8 సంవత్సరాల వయసు ఉన్న విద్యార్థులు 1.7 లీటర్లు 9 నుంచి 16 సంవత్సరాల వరకు ఉన్న విద్యార్థులు రెండు లీటర్ల నీళ్లు ప్రతిరోజూ తీసుకోవాలి. ఎండలో పనిచేసే కూలీలు నాలుగు లీటర్ల త్రాగాలి. బీపీ ఔషధాలు వాడే వారు 2.5 లీటర్ల మంచినీళ్లు తాగాలని వైద్యులు సూచిస్తున్నారు.

### తక్కువ నీరు తీసుకోవడంతో వడదెబ్బ

విద్యార్థులు తక్కువ నీరు తీసుకోవడంతో వడదెబ్బ తలిగే అవకాశాలు ఉంటాయి. చెమట పట్టకపోవడం గందరగోళంగా అనిపించడం ఇలాంటి సింటమ్స్ కనిపిస్తాయని, అశ్రద్ధ చేస్తే కోమాలోకి వెళ్లే అవకాశాలు ఉంటాయని వైద్యులు చెప్తున్నారు.

### నిద్రలేవగానే అధిక నీళ్లు తీసుకోవాలి

రాత్రి నిద్ర పోయి ఉదయం నిద్ర లేచే సరికి శరీ రంలో నీటి నిలువలు తగ్గుతాయి. ఉదయాన్నే కొంచెం నీళ్లు ఎక్కువగా తీసుకోవాలి. సాధారణంగా మూత్రం కొద్దిగా లేత పసుపు రంగులో ఉంటుంది. నీళ్లు ఎక్కువగా తాగితే మూత్రం కూడా మూత్రం అదే రంగులో వస్తుంది. చాలాసేపు మంచినీళ్లు తాగకుండా ఉంటే మూత్రం ముదురు పసుపు రంగులోకి మారు తుంది. కొన్నిసార్లు మూత్రములో మంట కూడా వస్తుందని వైద్యులు చెప్తున్నారు.

### డీహైడ్రేషన్ లక్షణాలు

నోరు, పెదాలు ఆరిపోవడం, పచ్చని రంగులో మూ త్రంరావడం, తక్కువ మోతాదులో మూత్రం రావ డం, కండరాల నొప్పి, తలనొప్పి, చిరాకు, అలసట వంటి లక్షణాలు ఉంటాయి.

### వేసవిలో విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలు

విద్యార్థులు సరిపడా నీళ్లు త్రాగాలి. సూర్యరశ్మి నేరుగా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. మధ్యా హ్నం 12 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంట లవరకు ఇంట్లోనే ఉండాలి. కాటన్ దుస్తువులు ధరిం చాలి. జూసు కొబ్బరి నీళ్లు తాగాలి.

# గ్రామాల్లో తాగునీటి సమస్య రావద్దు



ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామాల్లో తాగు నీటితో పాటు ఇతర ఏ సమస్యలు వచ్చిన అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. సమస్య నా దృష్టికి తీసుకురాకుండా అధికారులు సమస్య పరిష్కారం చేయకుండా ప్రజలు ఇబ్బందులు పడితే అధికారులదే బాధ్యత అని హెచ్చరించారు. గ్రామాల్లో తాత్కాలిక బావులు ,బోర్లను తీసుకొని పైప్ లైన్ మోటార్లు బిగించి నీటి సదుపాయం కల్పించాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లోనీ ఏ ఏ గ్రామంలో ఏ సమస్యలు ఉన్నాయని, మంచి నీటి సమస్యలు కాకుండా రోడ్లు ఇతర ఏ సమస్యలు ఉన్నాయని ఆరా తీశారు. గ్రామాల్లో ఉన్న సమస్యల పై ఇప్పటికే ఉన్న ప్రొసీడింగ్స్ ను మూడు రోజుల్లో క్లియర్ చేస్తామని తరువాత సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఎల్కతుర్తి మండలం ధామర గ్రామంలో మంచి నీటి కి ఇబ్బందులు ఉండడం ధర్మసాగర్ నుండి దామర పైప్ లైన్ వేయడానికి మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే రూ.20 లక్షలు మంజూరు చేశారు. ఆర్ డబ్ల్యు ఎస్ సమస్యల పై టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమస్య పై పిర్యాదు చేయాలన్నారు. నవాబ్ పేట లో వాగులో ఉన్న బావి నుండి పైప్ లైన్ కోసం నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో పంచాయతీ సెక్రటరీ, మండల అధికారులు ,జిల్లా అధికారులందరూ సమన్వయం చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు అయ్యాయని ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని ఆదేశించారు. ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లు రావాలన్నారు. ఇళ్లు లేని పేదలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని ఇందులో రాజకీయ ప్రభావం ఉండదన్నారు. త్వరలోనే లబ్దిదారుల ఎంపిక పూర్తి చేసి ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా వారికి సహకరించాలని సూచించారు. ఉగాది నుండి రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. లబ్దిదారులకు కచ్చితంగా సన్న బియ్యం పంపిణీ చేయాలని ,దొడ్డు బియ్యం కలపడం ,ఇప్పటికే ఉన్న దొడ్డు బియ్యం ఇవ్వడం లాంటివి చేయవద్దని సూచించారు.కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియకు ఎంపిక ప్రాసెస్ వేగంగా పూర్తి చేయాలని సూచించారు. హుస్నాబాద్ నియోజకవర్గం ఉన్న మూడు జిల్లాల పరిధిలో రేషన్ కార్డుల లబ్దిదారుల ఎంపికకు మీ సేవ ,ప్రజా పాలన ద్వారా గ్రామ సభల్లో వచ్చిన అప్లికేషన్ లలో అర్హుల ఎంపిక పూర్తి చేయగానే రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని తెలిపారు.వరి ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు రైతులకు ఇబ్బందులు లేకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు సమన్వయం చేసుకొని కొనుగోలు ప్రక్రియ జరగాలి. అధిక తూకం చేస్తే చర్యలు ఉంటాయి. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద వాటర్ , లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి ప్రతిష్టాత్మకంగా తీసుకొస్తున్న రాజీవ్ యువ వికాసం గ్రామ స్థాయి వరకు వెళ్ళలిం ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ లకు అర్హులైన వారికి కుల వృత్తులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి 50 వేల నుండి 4 లక్షల వరకు ఆర్థిక సహాయం చేయడానికి ఇప్పటికే అప్లికేషన్లు ప్రారంభం అయ్యాయన్నారు.దీనిని గ్రామాల్లో పెద్ద ఎత్తున ఉపయోగించుకునేల అవగాహన కల్పించాలనీ సూచించారు. నియోజకవర్గంలో ఉన్న ఈజిఎస్ పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రైతు రుణమాఫీ ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్ ,సన్న వడ్లకు బోనస్ అందిస్తున్నామని తెలిపారు. ఒక హుస్నాబాద్ నియోజకవర్గంలోని 250 కోట్ల రూపాయలు రుణమాఫీ జరిగిందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో సిద్దిపేట కలెక్టర్ ఎం మన్ చౌదరి ,హనుమకొండ, కరీంనగర్ మూడు జిల్లాల అడిషనల్ కలెక్టర్లు , జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి మండల అధికారులు , పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ జీడీపీకి,డీలిమిటేషన్‌కు ఏం సంబంధం?

**అక్షర విజేత, కరీంనగర్**

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, ఆప్, సీపీఎం పార్టీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. లిక్కర్ దొంగలంతా ఒకే చోట సమావేశమై డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. ' కరీంనగర్ లోని శుభం గార్డెన్ లో తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండి సంజయ్ హాజరై ప్రసంగించారు.'స్టాలిన్ ప్రభుత్వం రూ.వెయ్యి కోట్ల లిక్కర్ స్కాం చేసింది. కేరళలోనూ లిక్కర్ స్కాం బయటపడింది. ఆప్, బీఆర్ఎస్ నేతలు ఆల్రెడీ లిక్కర్ స్కాం చేసి జైలుకు పోయింది. వీళ్లంతా కలిసి డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతూ మోదీ ప్రభుత్వంపై విషం కక్కడమే పనిగా పెట్టుకున్నారు"అని దుయ్యబట్టారు. వాళ్లంతా దేశ జీడీపీకి, పార్లమెంట్ లో ప్రాతినిధ్యానికి లింకు పెట్టడంపై మండిపడ్డారు. "నిన్న చెన్నైయ్ లో స్టాలిన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో లిక్కర్ దొంగల ముఠా ఒకే చోట సమావేశమై విచిత్రమైన తీర్మానం చేశారు. దేశ జీడీపీలో దక్షిణాది వాటా 36 శాతం ఉన్నందున పార్లమెంట్ లో కూడా దక్షిణాదికి 36 శాతందాకా వాటా ఇవ్వాలని అడుగుతున్నరు. ఇదేం విచిత్రం? దేశ జీడీపీకి పార్లమెంట్ లో ప్రాతినిధ్యానికి సంబంధమేంది? అట్లనుకుంటే తెలంగాణ జీడీపీ లో వెనుకబడ్డ ఆసిఫాబాద్, ఆదిలాబాద్, ములుగు వంటి జిల్లాల ప్రాతినిధ్యం చాలా తక్కువ. అంత మాత్రాన అసెంబ్లీలో వాటికి ప్రాతినిధ్యం ఉండకూడదా? ఇదెక్కడికి దిక్కుమాలిన ప్రతిపాదన? దక్షిణాది పేరుతో రాజకీయాలు చేస్తూ డీలిమిటేషన్ ను అడ్డుకునే కుట్రలు చేయడమేంది?" అని ఫైర్ అయ్యారు.

తపస్ సంఘం దే భవిష్యత్

తపస్ ఉపాధ్యాయ సంఘం గురించి బండి మాట్లాడుతూ, %ొ% టీచర్ల దమ్మేందో, తపస్ అనే ఉపాధ్యాయ సంఘం తలుచుకుంటే ఏమైతదో మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో చూపించారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులారా%ొ%. మీరంతా ఏ సంఘంవైపు చూడకండి. జాతీయవాద భావజాలం, టీచర్ల కోసం కొట్లాడే ఏకైక సంఘం తపస్. ఆ సంఘంలోనే చేరాలని కోరుతున్నా. మీకోసం కొట్లాడేది, దెబ్బలు తినేది, జైలుకు కూడా పోయేందుకు వెనుకాడని నాయకులు తపస్ మాత్రమే. అందుకే తపస్ బలపర్చిన అభ్యర్థి మల్క కొమరయ్యకు టిక్కెట్ ఇప్పించి సునాయాసంగా గెలిపించింది. తపస్ ను రాష్ట్రంలో నెంబర్ వన్ సంఘంగా మార్చి తీరుతాం. తెలంగాణ సాధనలో టీచర్ల, ఉద్యోగుల పాత్ర మరువలేం. 42 రోజుల సకల జనుల సమ్మె చేసి తెగించి కొట్లాడి రాష్ట్రం సాధించుకున్నరు. కానీ 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనతో తెలంగాణ అప్పుల పాలైంది. కేసీఆర్ కుటుంబ పాలనతో సర్వ నాశనమైంది. గతంలో కేసీఆర్ మనుషులు బీదర్ లో ఒక ప్రింటింగ్ ప్రెస్ లో దొంగ నోట్లు ముద్రించారు. ఆ ప్రింటింగ్ ప్రెస్ ను మూసివేసేందుకు మన రాష్ట్ర పోలీసులు వెళితే%ొ% ఒత్తిడి తెచ్చి అక్కడికి వెళ్లకుండా చేశారు.

ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో పంచిన నోట్లన్నీ దొంగ నోట్లే. బీఆర్ఎస్ పాలన పీడ విరగడ కావాలని ఆ పార్టీని ఓడించి కాంగ్రెస్ కు అధికారం అప్పగిస్తే ఏం ఒరిగింది? కేసీఆర్ పాలనలో తెలంగాణ అప్పుల్లో మునిగిపోయిందని చెప్పిన రేవంత్ రెడ్డి అయినప్పటికీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలను తీర్చడంతోపాటు 6 గ్యారంటీలను కూడా అమలు చేసి తీరుతామని ప్రకటించారు. కానీ ఏమైంది? 15 నెలలుగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను కాంగ్రెస్ పార్టీ దారుణంగా వంచిస్తూనే ఉన్నడు. విద్యాశాఖకు అసలు మంత్రి కూడా లేదు. ఆయనే ఆ శాఖ మంత్రిగా ఉన్నా టీచర్లకు ఒరిగిందేమీ లేదు.

# ఇందిరమ్మ రాజ్యంలో రైతన్న గుండెల్లో గునపం పోటు

**అక్షర విజేత, హైదరాబాద్:**

ఒకటా రెండా.. అన్నీ అబద్ధాలే!..అక్షరాల 420 అబద్ధపు హామీలు ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. అర్హులందరికీ రుణమాఫీ చేశామని, ఇగ ఇచ్చేది లేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అసెంబ్లీలో చేసిన ప్రకటనపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు.రైతులకు రుణమాఫీ విషయంలో సీఎం రేవంత్ సర్కార్.. ఎక్కని గుడి లేదు.. మొక్కని దేవుడు లేడు. చేయని శపథం లేదు.. ఆడని అబద్ధం లేదు. ఒకటా రెండా.. అక్షరాల 420 అబద్ధపు హామీలు ఇచ్చారని కేటీఆర్ మండిపడ్డారు.ఎక్స్ వేదికగా ఆయన పోస్టు పెట్టారు. వరంగల్ డిక్లరేషన్ కు తూట్లు పొడిచిన కాంగ్రెస్‌శాసన సభ సాక్షిగా తెలంగాణ రైతన్న గుండెలపై ఇందిరమ్మ రాజ్యం గునపం దింపిందని కేటీఆర్ పేర్కొన్నారు. చట్టసభల సాక్షిగా వరంగల్ డిక్లరేషన్‌కు కపట కాంగ్రెస్ తూట్లు పొడిచిందని నిప్పులు చెరిగారు.అధికారం కోసం అందరికీ రుణమాఫీ, అధికారం దక్కాక కొందరికే రుణమాఫీ అన్నట్టు ఉందని పేర్కొన్నారు. పెట్టెలో ఓట్లు పడ్డాయ్.. జేబులో నోట్లు పడ్డాయ్.. ఢిల్లీకి మూటలు ముట్టాయ్ ఇక ఇచ్చిన వాగ్దానాలు ఉంటే ఎంత గంగలో కలిస్తే ఎంత అన్నట్లుంది కాంగ్రెస్ యవ్వారం అని కేటీఆర్ విమర్శించారు. ఒక కుటుంబంలో ఒక్కరికే రుణమాఫీ రూ.2 లక్షల వరకు కుటుంబంతో సంబంధం లేకుండా రుణమాఫీ అని ప్రకటించారని కేటీఆర్ అన్నారు. ఇప్పుడు ఒక కుటుంబంలో ఒక్కరికే రుణమాఫీ అని చెబుతున్నారన్నారు. నాడు రూ. రెండు లక్షలు దాటినా రుణమాఫీ అన్నారని,ఇప్పుడేమో రూ.2లక్షల పైబడితే మాఫీ లేదంటున్నారని మండిపడ్డారు. నాడు ఓట్ల కోసం హామీలు .. నేడు ఎగవేత కోసం కొర్రీలు. మిస్టర్ రాహుల్, మాఫీమాంగో తెలంగాణసే అని కేటీఆర్ పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

# పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**అక్షర విజేత సిద్ధిపేట**

హరీష్ రావు మాట్లాడుతు ప్రభుత్వపరంగా దావతే ఇఫ్తార్ ఏర్పాటు చేసింది కేసీఆరే సిద్దిపేటలో మొదలైన ఇఫ్తార్ విందు నేడు దేశవ్యాప్తంగా కొనసాగుతుంది హైదరాబాద్ తర్వాత తొలి హజ్ హౌస్ సిద్దిపేటలోనే పేదల కోసమే ప్రభుత్వాలు పనిచేయాలి కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీల కోసం 3300 కోట్లు కేటాయించి 1000 లోపే ఖర్చు చేశారు. మదన్మోహన్, కేసీఆర్ నాటి నుండి నేటి వరకు సిద్దిపేటలో గంగ జమున తహజీబ్ నడుస్తుంది. రంజాన్ పండుగకు ప్రభుత్వపరంగా రంజాన్ తోఫా తో పాటు ఇఫ్తార్ విందు ఇచ్చింది కేసీఆర్ ఇఫ్తార్ విందులను అధికారికంగా నిర్వహించని కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ ప్రవేశపెట్టిన టేమరిస్ పాఠశాలలను ఇంటిగ్రేటెడ్ లో కలపడానికి కాంగ్రెస్ కుట్రలు టేమరిస్ పాఠశాలల్లో నమాజుతోపాటు అరబ్బీ ఇంగ్లీష్ మీడియం లో విద్య బోధన.ఈ పాఠశాలలు ఇంటిగ్రేటెడ్ లో కలిపితే ముస్లిం విద్యార్థులకు నష్టం జరుగుతుంది.ప్రతి సంవత్సరం పదిమంది నిరుపేద ముస్లింలకు ఉమ్రయాత్రకు పంపుతున్న కెసిఆర్ ప్రభుత్వంలో ముస్లింల సంక్షేమానికి పెద్దపీట వేశాం సిద్దిపేట డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో సుమారు 700 పై నిరుపేద ముస్లింలకు చోటు కల్పించాం.ఇమామ్, మొజోన్లకు ప్రభుత్వపరంగా జీతభత్యాలు ఇచ్చింది కెసిఆర్ ప్రభుత్వం.సిద్దిపేట అభివృద్ధి నా లక్ష్యం హిందూ ముస్లింలు నాకు రెండు కండ్ల లాంటివారు సిద్దిపేటలోనే ఆఖరి సఫర్ వాహనం కూడా ప్రారంభించుకుందాం నేడు ఈ వాహనం దేశవ్యాప్తంగా అమలు అవుతుంది అని అన్నారు.



# దక్షిణ కొరియా అడవుల్లో కార్చిచ్చు



బలమైన గాలులు వీయడంతో మంటలు మరింతగా ఇతర వ్యాప్తిస్తున్నాయి. దక్షిణ జియోంగ్‌సాంగ్ ప్రావిన్స్‌లో శుక్రవారం ప్రారంభమైన మంటలు శనివారం మధ్యాహ్నం నాటికి 275 హెక్టార్ల (680 ఎకరాలు) విస్తీర్ణంలోని అడవులను దహించివేసాయి. మంటలను అదుపు చేసే ప్రయత్నంలో ఇద్దరు అగ్నిమాపక సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం 200 మందికి పైగా ప్రజలు తమ ఇళ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. సూర్యాస్తమయానికి ముందే మంటలను అదుపు చేయడానికి అన్ని ప్రయత్నాలు చేయాలని దక్షిణ కొరియా తాత్కాలిక అధ్యక్షుడు చోయ్ సాంగ్-మోక్ ఆదేశించారు. దక్షిణ కొరియా ప్రభుత్వం అగ్ని ప్రభావిత ప్రదేశాన్ని విపత్తు ప్రాంతంగా ప్రకటించింది.

## విపంచి కళానిలయంలో మహిళా జాబ్ మేళా
# పాల్గొన్న మాజి మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



అక్షర విజేత సిద్ధిపేట

హరీష్ రావు మాట్లాడుతు జీవితంలో ఎవరైనా మొదటి అడుగుతోనే ప్రారంభిస్తారు.ఎన్నో విజయ గాథలు చూసి చదివి అనుభవం తో చెప్తున్న టాటా,బిర్లా వంటి పెద్ద పెద్ద బిలియనిర్లు చిన్న చిన్న జాబ్ లతో నే జీవితం ప్రారంభించారు. చిన్న ఉద్యోగం అని చులకన భావంతో చూడవద్దు, ఇంటిని వీడి అడుగు బయట పెట్టండి.నీవు నీ కాళ్ళమీద నిలబడ్డప్పు డు మాత్రమే ప్రశ్నించగల్గుతావ్,బ్రతకగలుగుతా వ్.ఉద్యోగం నీలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది, ఇది మీకు జీవితంలో మొదటి అడుగు మాత్రమే.ఇందులో నాలుగు వేల ఉద్యోగాలు ఉన్నాయి అవి సిద్దిపేట పిల్లలకు రావాలనే నా ఆలోచన జాబ్ మేళ ద్వారా జీవితంలో ముందుకు సాగాలి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి సంవత్సరం ఉద్యోగాలు

**వివిధ ప్రాంతాల నుండి వందలాదిగా తరలివచ్చిన మహిళల యువతిలు**

ఇస్తామని గొప్పలు చెప్పింది. గత ప్రభుత్వంలో నోటిఫికేషన్ వేసినవాటికి సర్టిఫికెట్స్ మాత్రమే ఇచ్చి మేమే ఇచ్చామని చెప్పుకుంటున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతు భరోసా,రుణమాఫీ, తులం బంగారం అన్ని మోసం చేశారు.ఎనుముల ను నమ్మితే అన్ని ఎగావేతలే అని ప్రజలకు తెల్సిపోయింది.బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో 95శాతం స్థానికులకే ఉద్యోగాలు ఇచ్చాం.పేదరికం నుండి వచ్చిన సల్మా నేహా అనే మహిళ నాలుగు ఉద్యోగాలు సాధించింది.అడుగు ముందుకు వేయండి మీకు ఎం ఇబ్బంది ఉన్న నేను చూసుకుంట.



## తొర్నాల అమర వీరుల స్తుపానికి పూర్వ వైభవం గ్రామానికి స్వాగత తొరణం

తొర్నాల గ్రామ చౌరస్తా లో అమర వీరుల స్తుపానికి, గ్రామ స్వాగతతొరణం కమాన్ భూమి పూజ చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



అక్షర విజేత సిద్ధిపేట

సిద్ధిపేట నియోజకవర్గం లోని సిద్ధిపేట రూరల్ మండలం తొర్నాల గ్రామం లో ఉన్న అమర వీరుల స్థూపం, గ్రామ స్వాగత తోరణం కు భూమి పూజ చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.ఈ సందర్బంగా మాట్లాడుతు మెదక్ సిద్ధిపేట ఎల్కతుర్తి జాతీయ రహదారి నిర్మాణం లో భాగంగా తొర్నాల గ్రామ చౌరస్తా లో ఉన్న అమర వీరుల స్థూపం పోతున్న క్రమం రోడ్డు పక్కన కొత్తగా అమర వీరుల స్థూపం నిర్మాణం చేస్తున్నట్లు, స్థూపం పూర్వ వైభవం తెస్తూ కొత్తగా నిర్మాణం చేస్తున్నట్లు చెప్పారు.అదేవిదంగా గ్రామానికి ఒక కమాన్ కావాలని గ్రామ ప్రజల కోరిక మేరకు అద్భుతం స్వాగత తోరణం నిర్మాణం చేస్తునట్లు చెప్పారు.ఈ రెండు నిర్మాణాలతో గ్రామానికి కొత్త కళ రాబోతుందని చెప్పారు.ఈ సందర్బంగా నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



## హుస్నాబాద్ సమీకృత కార్యాలయ సముదాయంలోని
# నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్షా సమావేశం





అక్షర విజేత సిద్ధిపేట

ఆదివారం హుస్నాబాద్ సమీకృత కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నియోజకవర్గ అభివృద్ధి పై సమీక్షా సమావేశం నిర్వహించిన రాష్ట్ర జిసి మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కే లింగమూర్తి. సిద్ధిపేట జిల్లా అదనపు కలెక్టర్ లు గరీమఅగ్రవాల్, అబ్దుల్ హమీద్. కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్. ఆర్డీవో రామ్మూర్తి ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ వేసవి కాలం సమీపిస్తుండటంతో గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలి.

నీటిని పొదుపుగా వాడుకుందాం వచ్చే తరాలకు అవకాశాలు ఇద్దాం అనవసరంగా నీటిని దుర్వినియోగం చేసి ఈ ఇబ్బందుల్లో గ్రౌండ్ వాటర్ పడిపోతున్న సందర్భంగా గ్రౌండ్ వాటర్ కాపాడుకునే ప్రయత్నాలు తీసుకోవాలి.నియోజకవర్గం లో నీటి కొరత ఉన్న ప్రాంతాలను గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలను మిషన్ భగీరథ అధికారులకు ఆదేశించారు.

ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలని అర్హులైన పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.నియోజకవర్గాల్లో త్వరలో వరి కోతలు జరుగుతున్నందున కొనుగోలు కేంద్రాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. వేసవికాలం దుష్ట కేంద్రాలలో ఎలాంటి కొరత లేకుండా చూడాలని తెలిపారు.అతి త్వరలో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల కా దారులకు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం బీసీ ఎస్టీ ఎస్సీ మైనార్టీ వర్గాలకు ఉపాధి అందించడం కోసం రుణాల అందించే ప్రక్రియ అతి త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మ్యాకల కనకయ్య ముదిరాజ్



అక్షర విజేత గజ్వేల్:

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన నిల సాయిలు వయస్సు 45 గత వారం రోజుల క్రితం అనారోగ్యం తో మృతి చెందాడు ఈ విషయం తెలుసుకున్న మార్కుక్ మండల్ బి సి సెల్ అధ్యక్షుడు సిద్దిపేట్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు పాములపర్తి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్.చిన్న బోయిని మురళి కృష్ణ,నిల నర్సింలు,కిష్టయ్య, కొట్టాల మహేష ఉన్నారు.

## భారతదేశ స్వాతంత్రం అనంతరం భగత్ సింగ్
# బతికి ఉంటే కులమత నిర్మూలనకై పోరాడేవారు

**భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించిన యుఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గుడి కందుల రవి**





అక్షర విజేత సిద్ధిపేట

భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవుల వర్ధంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్సీ ఎస్ఎంఎచ్ హాస్టల్లో విద్యార్థులతో కలిసి యూఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గుడికందుల రవి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ అంటే కేవలం స్వాతంత్ర సమరయోధుడు మాత్రమే కాదు, భారత సమాజంలో ప్రజలందరినీ ఐక్యం కాకుండా విడదీస్తున్న కులమతాలను నిర్మూలించాలి. అని చెప్పిన గొప్ప సంఘసంస్కర్త, మేధావి.నిజంగా భగత్ సింగ్ ఉరికంభమెక్కి ప్రాణాలర్పించకపోయి ఉంటే స్వాతంత్రం వచ్చాక కచ్చితంగా కులమత నిర్మూలన పోరాటం చేసేవారు. ఆనాడు బ్రిటిష్ వారికి నేను చంపగలను అని నిరూపించడాని కి పొగ బాంబు వేశారు, పారిపోయే అవకాశం ఉన్న నేను పారిపోయి ఒక పిరికివాడిగా చరిత్రలో నిలవాలిఅనుకోవట్లేదు అని, బ్రిటిష్ వారి చేతుల్లో అరెస్టై తన లక్ష్యం ఏంటో బ్రిటిష్ కోర్టు ద్వారా దేశ ప్రజలకు సందేశాన్ని ఇచ్చి జైల్లో ఉన్నారు. వారి తండ్రి నేను బ్రిటిష్ అధికారులతో మాట్లాడుతా నీకు శిక్ష పడకుండా నేను చూస్తాను అని అన్నా కూడా నేనుఖచ్చితంగా ఉరుకంబానికి ఎక్కి ఊరికొయ్యను ముద్దాడి. ఈ భారత దేశ యువకులందరికీ నా చావుతో స్వాతంత్రం అనే లక్ష్యానికి ఒక ధైర్యాన్ని అందిస్తానని ఆరోజు తన ఉద్యమ మిత్రులు రాజ్ గురు, సుఖదేవ్ లతో కలిసి ఉరికంబాన్ని ఎక్కి ప్రాణాలు అర్పించారు. నేటి సమాజంలోని యువత భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవులను చూసి వారి స్ఫూర్తితో ఈ దేశంలో ఉన్న అసమానతలపై, కులమత నిర్మూలనపై, సంఘటితంగా ప్రజలందరినీ ఏకతాటి పైకి తీసుకువచ్చి పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వినయ్, శ్రావణ్, హేమంత్ మరియు హాస్టల్ విద్యార్థులు రమేష్, సతీష్, సందీప్,సుమంత్, గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

## సన్నాల పంపిణీ కి సర్వం సిద్ధం!

**పౌర సరఫరాల శాఖకు కలెక్టర్ ఆదేశాలు జారీ.... డీఎస్ఓ కిరణ్ కుమార్ !**



అక్షరవిజేత మామడ:

ప్రభుత్వం ప్రతీ నెల పేదల కోసం చాలా వ్యయము చేసి చౌక ధరల దుకాణాల ద్వారా ఉచితం గా అందిస్తున్న రాయితీ బియ్యం వినియోగదారుల నుండి పక్కదారి పడుతున్న నేపథ్యంలో ప్రజలకు ఇంకా మంచి చేయాలనే ఉద్దేశ్యం తో మరో అడుగు ముందుకేసి ప్రతిష్టాత్మకం గా భావించి పోషక విలువలతో కూడిన సన్నబియ్యం పంపిణీ కి శ్రీకారం చుట్టింది. విజేత న్యూస్ తో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ దీనికి సంబంధించి జిల్లా పాలనాధికారి ఆధ్వర్యం లో పౌరసరఫరాల శాఖ ద్వారా ఇటీవల జిల్లాలోని చౌకధరల రేషన్ డీలర్లతో సమావేశం ఏర్పరిచి సన్నబియ్యం పంపిణీ కి సిద్ధం కావాలని ఆదేశించడం జరిగినది.చౌక ధరల దుకాణాలకు సన్నబియ్యం వెళ్ళేవిధముగా తగిన కార్యాచరణ మరియు ప్రణాళిక ప్రకారం సిద్ధం చేసి అమలు చేయాలి,తగిన తక్షణ చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల సంస్థ మేనేజర్ కు కలెక్టరు (పౌ.స) ఆదేశాలు ఇవ్వడం జరిగినది.అదేవిధముగా ఏప్రిల్ ఒకటవ తేదీ లోపల అన్ని చౌక ధరల దుకాణాలకు సన్నబియ్యం చేరవేయాలని సంబంధిత మండల స్థాయి గిడ్డంగుల కు మరియు ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగినది. ప్రతీ నెలాసన్న బియ్యం పంపిణీలో ఎక్కడ కూడా ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా పంపిణీ చర్యలు తీసుకోవాలని చౌక ధరల దుకాణాల డీలర్ల కు ఆదేశించడం జరిగినది. ఈ వేసవి కాలం లో రోజురోజుకీ పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా ప్రతీ చౌక ధరల దుకాణాల వద్ద కార్డు దారుల సంక్షేమార్థంత్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని అదేశించటం జరిగినదనీ.ఏప్రిల్ నెల డీకేఆర్ కూడా జెనరేట్ అయ్యిందని కూడా వివరించారు.

# స్థానిక సంస్థల్లో బీఎస్పీ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు లింగంపల్లి, యాదగిరి జక్కుల వెంకటేష్**





అక్షర విజేత సిద్ధిపేట

బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ సమీక్ష సమావేశం నియోజకవర్గ అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్ అధ్యక్షతన ఆదివారము సిద్దిపేట పట్టణంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు లింగంపల్లి యాదగిరి జక్కుల వెంకట్ జిల్లా అధ్యక్షుడు కటికల ఓం ప్రకాష్ హాజరై మాట్లాడుతూ బీఎస్పీ పార్టీని గ్రామ గ్రామాన బలపరుస్తూ రానున్న స్థానిక సంస్థలు సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి లలో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని ఈ సందర్భంగా వారు దిశా నిర్దేశం చేశారు. దీనికోసం సెక్టార్ బూత్ కమిటీల నిర్మాణం వేగవంతం చేయాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. నిరంతరం ప్రజా సమస్యల పైన పోరాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ నియోజకవర్గంలో బలోపేతం చేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఏర్ల మల్లేశం ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలగందుల శంకర్ జిల్లా ఈసీ మెంబర్ గజ్జల తిరుపతి మౌర్య, జిల్లా ఈసీ మెంబర్ ఖాతా మహేష్ , సిద్దిపేట అసెంబ్లీ ఇన్చార్జి పంగబాబు, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు కొండపలకల సంపత్, నంగునూరు మండలాధ్యక్షుడు ముంద్రాతి లింగం, నారాయణరావుపేట మండల అధ్యక్షుడు బండారి శంకర్ , నాయకులు చుక్క కిరణ్, అందే ప్రశాంత్, నవీన్, రమేష్ , యాటల్లి రమేష్ గస్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాట తప్పిన ఏ ప్రభుత్వం ముందల పడలేదు.**




అక్షర విజేత గరిడేపల్లి

అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ, బ్యాంకులలో రైతులు ఎంత మొత్తం ఋణం తీసుకున్నా కాంగ్రెస్ రెండు లక్షల వరకు మాఫీ చేస్తామని రైతులకు హామీ ఇచ్చి వారి చేత ఓట్లు వేయించుకొని ఎన్నికల్లో గెలిచి, అర కొరగా రుణమాఫీ చేసి మాట తప్పడం క్షమించరానిదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఈ రోజు గరిడేపల్లి మండల కేంద్రం లో జరిగిన సిపిఐ మండల సమితి సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాక్షత్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మంత్రులు కూడా, అనేక సభలలో, రెండు లక్షల రూపాయల పైన ఋణం తీసుకున్న వారు పై, పైసలు కట్టిన మరు క్షణమే వారి అకౌంట్ లలో రుణమాఫీ సొమ్ము జమ చేస్తామని చెప్పి, నేడు రెండు లక్షల పైన తీసుకున్న వారి రుణాలు మాఫీ చేయమని చెప్పటం ఎంత వరకు సమంజసం అని అన్నారు. ఆ స్థాయిలో వున్న వారు వారు ఇచ్చిన మాటకు కట్టుబడకుండా, మాట మార్చితే ఎవరిని నమ్మాలో తెలియక రైతులు తల పట్టుకుంటున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన మాటను నెరవేర్చకుంటే భవిష్యత్ లో రైతుల ఆగ్రహానికి గురిఅయి తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన హెచ్చరించారు.

ఎద్దు ఏడ్చిన వ్యవసాయం- రైతు ఏడ్చిన రాజ్యం బాగుబడిన దాఖలాలు చరిత్ర లో ఎక్కడా లేదని, ప్రభుత్వం ఇప్పటికైనా రైతులకు తాను ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీ ని కోరారు.

. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజిరెడ్డి, కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, ప్రతాన్ని సైదులు, పోకల ఆంజనేయులు %ూాకేఖీ% మండల అధ్యక్ష కార్యదర్శులు పంగ సైదులు, మెండే లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ స్వాముల అన్నదానానికి అధ్యం పోసింది సిద్దిపేట

**ఆధ్యాత్మిక, ధార్మిక ధాత్రుత్వానికి నెలవు సిద్దిపేట**
**రామ రాజ్ రావి చెట్టు హనుమాన్ దేవాలయ ట్రస్ట్**
**ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**





అక్షర విజేత సిద్దిపేట

సిద్దిపేట ఆధ్యాత్మిక, అన్నదాన కార్యక్రమాలకు నెలవని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట లో రామ రాజు రావి చెట్టు హనుమాన్ దేవాలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో లో జరిగిన ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతు అన్నదాన కార్యక్రమం గొప్ప కార్యక్రమం హనుమాన్ స్వాములకు అన్నదానం కు అధ్యం సిద్దిపేట అని, సిద్దిపేట లో ఏ కార్యక్రమం తలపెట్టిన విజయం వరిస్తుందని అందుకు నిదర్శనం అమర్ నాథ్ సేవా సమితి ఆధ్వర్యంలో అమర్ నాథ్ లో దక్షిణ భారత్ దేశం లో నె ఫస్ట్ లంగర్ ఏర్పాటు చేసుకున్నామని, అయోధ్య లో కూడా అన్నదానం కార్యక్రమం పెట్టె గొప్ప అవకాశం సిద్దిపేట లు దక్కిందన్నారు.. ఆధ్యాత్మిక దార్మిక దాతృత్వానికి పెట్టింది పేరు మన సిద్దిపేట అని.. హనుమాన్ స్వాము లకు అన్నదాన కార్యక్రమం సిద్దిపేట లో నిర్వహిస్తే నేడు రాష్ట్రం అంతట చేస్తున్నారని.. అన్నదానం కె భవనం ఏర్పాటు చేసిన గొప్ప ఘనత మన సిద్దిపేట కు దక్కిందన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు హరీష్ రావు ని సత్కరించారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ నిషేదించాలని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం




అక్షర విజేత సిద్దిపేట

అవగాహన కల్పిస్తూ ఏర్పాటు చేసిన ఫెక్సీ ని ఆవిష్కరించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆన్లైన్ బెట్టింగ్స్ కి బానిసలై ఎంతోమంది యువత ప్రాణాలు కోల్పోతున్నారు. గతంలోనే కెసిఆర్ రాష్ట్రంలో ఆన్లైన్ బెట్టింగ్స్ ను నిషేధించారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో ఎంతోమంది యువత విద్యార్థులు ఉద్యోగస్తులు బెట్టింగ్ యాప్స్ బారినపడి చివరికి ప్రాణాలు కోల్పోతున్నారు. ఆన్లైన్ బెట్టింగ్స్ కి యువత దూరంగా ఉండాలని పిలుపునిస్తున్నాను. విలువైన జీవితాలను బలి చేసుకోకండి. జీవితంలో పైకి వచ్చేందుకు బాగా కష్టపడండి బాగా చదవండి స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకొని ఇతరులకు ఆదర్శంగా నిలవండి. తక్కువ సమయంలో షార్ట్ కట్ మెథడ్స్ తో ఆర్థికంగా ఎదగాలని ఆలోచనకు దూరంగా ఉండాలి. బెట్టింగ్ యాప్స్ వల్ల కుటుంబాల పరువు పోతుంది. మిమ్మల్ని కన్న తల్లిదండ్రులను గుర్తు చేసుకోండి మీ భార్య పిల్లల్ని గుర్తు చేసుకోండి. ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ నిర్వహించే వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని పీడి యాక్టులు పెట్టి అరెస్టు చేయాలని, యువతను వారి నుండి కాపాడాలని డిమాండ్ చేస్తున్నాం.

# అమ్మవార్ల ఆశీస్సులు మన అందరి పై ఉండాలి

**పెద్దమ్మ, రేణుక ఎల్లమ్మ దీవెనలతో అన్నింటా శుభం చేకూరాలి**
**సిద్దిపేట పట్టణం లోని పెద్దమ్మ, రేణుక ఎల్లమ్మ అమ్మవార్లను దర్శించుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**



అక్షర విజేత సిద్ధిపేట

సిద్దిపేట పట్టణం లోని కొలువైయున్న శ్రీ పెద్దమ్మ అమ్మవారి ప్రథమ వార్షికోత్సవం, అదేవిదంగా రేణుక ఎల్లమ్మ అమ్మవారి 49వ వార్షికోత్సవాల సందర్భంగా అమ్మవార్లను మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు దర్శించుకున్నారు. అమ్మవార్ల ఆశీస్సు లు ప్రజలందరి పై ఉండాలని కోరుకున్నారు. అన్నింటశుభం చేకూరాలని, ప్రజలందరు సుభిక్షంగా ఉండాలన్నారు. శ్రీ పెద్దమ్మ ఆలయాన్ని గత ప్రభుత్వంలో 32 లక్షలు మంజూరు చేసుకున్నాం అని ఆలయాన్ని అభివృద్ధి చేసుకున్నామన్నారు. సిద్దిపేట లో రాష్ట్రం లోనే ఆదర్శ గౌడ కన్వేషన్ హాల్ ను 5కోట్ల తో అద్భుతం గా నీర్మించుకున్నామన్నారు. ఈ సందర్బంగా ఆలయనిర్వాహకులు, ముదిరాజ్, గౌడ సంఘం ప్రతినిధులు హరీష్ రావు ని సన్మానించారు.



# బిరప్ప ఉత్సవాల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



అక్షర విజేత సిద్ధిపేట

సిద్దిపేట రూరల్ మండలం ఇంద్ర గూడెం రాఘవాపూర్ గ్రామం లో జరిగిన బిరప్ప ఉత్సవాల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. డప్పు, బోనాల లతో ఘనంగా స్వాగతం పలికిన కుర్మ సంఘం నాయకులు, ప్రజలు.



# ఉదయం ఫౌండేషన్" ద్వారా ఆర్థిక సహాయం

అక్షర విజేత, రాయికల్:



మండలంలోని మైతాపూర్ గ్రామానికి చెందిన చెల్లపు ప్రసాద్ (మూగ) గతవారం రోజుల క్రితం ఇటిక్యాల గ్రామంవద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై ప్రస్తుతం వరంగల్ ఎం.జీ.ఎం. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చికిత్స నిమిత్తమై కుటుంబ సభ్యులు ఉదయం ఫౌండేషన్ ను సంప్రదించగా ఫౌండేషన్ సభ్యులు స్పందించి ఆదివారం చికిత్స పొందుతున్న ప్రసాద్ తల్లి భాగ్యకు ఆర్థిక సాయాన్ని లత చిన్నయ్యలు అందజేశారు.

## వడ గండ్ల వానకు నష్టపోయిన పంటను పరిశీలించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



అక్షర విజేత సిద్ధిపేట



లక్ష్మీదేవి పల్లి గ్రామంలో శనివారం రాత్రి కురిసిన అకాల వడ గండ్ల వానకు నష్టపోయిన పంటను పరిశీలించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు,హరీష్ రావు మాట్లాడుతు వడగండ్ల వాన వల్ల పంట నష్టం జరిగింది. రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేస్తుంది రెండు లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది.రైతుబంధు రూపంలో కేసీఆర్ రైతులకు నేరుగా సహాయం చేశాడు.వాన కాలం యాసంగి రైతుబంధు 15000 వెంటనే విడుదల చేయాలి.పంటల భీమా ఉండి ఉంటే రైతులకు ఇంత నష్టం ఉండేది కాదు రైతులకు మూడు పంటల బీమా రాలేదు. రుణమాఫీ చేయలేదు కానీ ఇచ్చామని అసెంబ్లీలో అబద్ధాలు మాట్లాడుతున్నారు.రేవంత్ రెడ్డి అన్ని అబద్ధాలు ఆడుతున్నారు.ఎండల వల్ల పంటలు ఎండడం లేదు కాంగ్రెస్ అసమర్థ పాలన వల్ల నీళ్లులేక పంటలు ఎండిపోతున్నాయి. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు.వడగండ్ల వాన వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే ఆర్థిక సాయం చేసి అదుకోవాలి వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి.

## వెలిదండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు



అక్షర విజేత గరిడేపల్లి

గరిడేపల్లి మండలం వెల్దండ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి సభ్యురాలు డాక్టర్ ప్రతిభా లక్ష్మీ వారి వైద్య బృందంచే వెలిదండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని పోటు సీతారామయ్య రిటైర్డ్ ఎంఈఓ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో అనుభవజ్ఞులైన డాక్టర్లు షుగర్ వైద్య నిపుణులు ఫిజీషియన్ మరియు హెమటాలజిస్ట్, గైనకాలజి, పీడియాట్రిషన్, డాక్టర్లు పాల్గొని గ్రామ ప్రజలకు వారి విలువైన సూచనలు సలహాలు ఇచ్చి వివిధ రకాల వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారులు మేకల నాగేశ్వరావు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చనగాని సాంబయ్య మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చనగాని సాంబయ్య గారు కందుల వెంకటేశ్వర్లు గ్రామ మాజీ సర్పంచ్ ఆదూరి కోటయ్య పద్మ పార్టీ సీనియర్ నాయకులు చనగాని రామయ్య, వీసాల వెంకటేశ్వర్లు , వెలుగూరి నరసింహారావు కామల్ల పీటర్ మాజీ సర్పంచ్ మాశెట్టి అంజయ్య యానాల బిక్షం యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



# సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధిని గాలికొదిలేసిన హరీష్ రావు

### రాజకీయాలు చేస్తూ కాలమెల్లదీస్తున్న వైనం
### కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి
### మీసం నాగరాజ్ యాదవ్ డీసీసీ ప్రధాన కార్యదర్శి



అక్షర విజేత సిద్ధిపేట

సిద్ధిపేట నియోజకవర్గ అభివృద్ధిని ఎంఎల్ఏ హరీష్ రావు గాలికొదిలేసి ,కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్యప్రచారాలు చేస్తూ కాలమెల్లదీస్తున్నాడని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ ఆరోపించారు.ఆదివారంనాడు ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో హరీష్ రావు కు సిద్ధిపేట నియోజక వర్గంలో కేవలం కమిషనులు వచ్చే పనులు మాత్రమే చేసి అభివృద్ధి పట్టించుకోలేదని ,ఇప్పుడు పూర్తి స్థాయిలో సిద్ధిపేట నియోజకవర్గాన్ని గాలికొదిలేసి రాజకీయాలు చేస్తూన్నాడని మండిపడ్డారు.

కేవలం కాంగ్రెస్ పార్టీని,సీఎం రేవంత్ రెడ్డి ని విమర్శించడమే హరీష్ రావు పనిగా పెట్టుకున్నారని ,కాంగ్రెస్ పార్టీపై కానీ సీఎం రేవంత్ రెడ్డి పై అవాక్కులు చెవాక్కులు పేలిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులూ ,కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు .కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయన్నారు .కాంగ్రెస్ పార్టీతో సబండ వర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ ,ఎస్సి రిజర్వేషన్ బిల్లు తేవడం చారిత్రాత్మకం నిర్ణయం అన్నారు. సిద్ధిపేట నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులూ కోరిమి రాజు ,మందపల్లి సంపత్ ,కల్లూరి నర్సయ్య ,నరేష్ ,మధు తదితరులు పాల్గొన్నారు .

# ఇంటి పన్ను సకాలంలో చెల్లించాలి







### బకాయిలుచెల్లించనిఇంటియజమానులకు రెడ్ నోటీస్ జారీ చేస్తాం -జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

అక్షర విజేత రాయికల్:

సంవత్సరాల తరబడి పన్ను చెల్లించని బకాయిదారులకు “రెడ్ నోటీసు “జారీ చేస్తామని జగిత్యాల జిల్లాకలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.

జగిత్యాల జిల్లాలో అన్ని పురపాలక సంఘాల పన్నుల వసూళ్లు, భూ క్రమబద్ధీకరణ రుసుము వసూళ్ల తీరును ఆదివారం పర్యవేక్షణలో భాగంగా రాయికల్ పట్టణంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పర్యటించారు.

2024- 25 ఆర్థిక సంవత్సరం ఈ నెల మార్చి 31 తో ముగియనుందున 100% ఇంటి పన్ను వసూళ్లు సాధించే లక్ష్యంలో భాగంగా రాయికల్ పట్టణంలో ఇంటి పన్ను చెల్లించని బకాయిదారులతో మాట్లాడి ఇంటి పన్ను చెల్లించమని కోరగా ఇంటి యజమానులు 40 వేల రూ:లు చెల్లించారు. భూ క్రమబద్ధీకరణ రుసుము చెల్లింపునకు కలెక్టర్ పత్రం అందజేశారు రాయికల్ పట్టణంలో పలు వార్డులలో కలెక్టర్ సత్యప్రసాద్ స్వయంగా పర్యటించి పన్ను చెల్లింపుదారులతో మాట్లాడి సకాలంలో పనులు చెల్లించాలని, సంవత్సరాల తరబడి పన్ను చెల్లించని బకాయిదారులకు “రెడ్ నోటీసు” జారీ చేయుమని, అప్పటికి చెల్లించని ఇండ్లకు వ్యాపార సముదాయాలకు నల్ల కనెక్షన్ విద్యుత్తు కనెక్షన్ నిలిపివేయాలని స్థానిక మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ టీ మనోహర్ గౌడ్, మేనేజర్ బి.వెంకటి, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ బుక్కులు పంపిణీ

### విప్లవ వీరుడు స్వతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ ఆశయాలను సాధిద్దాం దత్తు నాయక్ సిపిఐ మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి



అక్షర విజేత మహేశ్వరం

నేడు మృతవీరుల దినోత్సవం. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం లో భగత్ సింగ్ బుక్ ప్రతి ఒక్కరు చదవాలని వారి ఆశీస్సులు సాధించాలని బుక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బి.దత్తు నాయక్ మాట్లాడుతూ సరిగ్గా 94 ఏళ్ల క్రితం షహీద్ భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్ లను బ్రిటీష్ ప్రభుత్వం ఉరి తీసింది.ఆ యోధులు రగిల్చిన జాతీయోద్యమ స్ఫూర్తి నిప్పు కణంలానేటికీ కోట్లాదిమంది గుండెల్లో వెలుగుతూనే ఉంది.యువత ఎలా వుండాలి? తమ జీవితాలు ఎలా మల్చుకోవాలి? దేశం కోసం, ప్రజల కోసం ఎలా పని చేయాలి? అన్న దానిపై తన స్వీయ అధ్యయనం, ఆచరణ ద్వారా నేటికీ ఆదర్శప్రాయంగా నిలిచినందుకు సుఖలాలస కోసమే జీవితం కాదు, లక్ష్య సాధనకు అంకితం కావాలని సందేశమిచ్చినందుకు,జలయన్ వాలా బాగ్ లో వందలాది అమాయకుల నెత్తుటి తో తడిసిన మట్టిని

తన జేబులో పెట్టుకుని,ఆ ప్రేరణ తో విప్లవ యోధుని గా,తిరుగులేని దేశ భక్తునిగా మారారు. భరత మాత అందరి తల్లి అని,ఆవిడ సంకెళ్ళ తో ఉంటే నాకు పెళ్లి,వేడుకలు వద్దని తిరస్కరించారు.వందేమాతరం, అహింస, సత్యాగ్రహం వంటి మాటలే వినిపిస్తున్న రోజున ‘ఇంక్విలాబ్ జిందాబాద్’యువతను స్వతంత్ర ఉద్యమాలు ముందుకు తీసుకెళ్లారు విద్యార్థులను చైతన్యపరిచారు అని చేసిన సేవ దేశ ప్రజలు మరువలేరని అన్నారు. కర్నాటి మనోహర్ వత్తుల రఘుపతి, సుదర్శన్ యాదవ్,చంద్రన్న, రాజు, నందిగామ నరసింహ,రమేష్, లాజర్, సుభాష్అనేకమంది నాయకులకు బుక్కులు అందజేశారు,

## డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డిని సన్మానించిన వికారాబాద్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ జిల్లా నూతన బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డిని వికారాబాద్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులుగా



నియమితులైన డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ శాంతప్ప, డాక్టర్ శ్రావణ్, డాక్టర్ జయంతిక, డాక్టర్ ఆశాజ్యోతి,డాక్టర్ రమ్య,డాక్టర్ గిరీష, డాక్టర్ సుఖప్రద్ధ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలపాలి

## సబితా ఇంద్రారెడ్డి కి వినతి పత్రం అందించిన మహేశ్వరం జేపీసీ నాయకులు





**అక్షర విజేత మహేశ్వరం**

ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం మండల ని కలపాలని మహేశ్వరం మండలం అఖిలపక్షం జేపీసీ చైర్మన్ వత్తుల రఘుపతి, సారథ్యంలో మండల ఆల్ పార్టీ నాయకులతో కలిసి మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి,కి వినతిపత్రం అందజేశారు.అలాగే నిన్న అసెంబ్లీలో మహేశ్వరం మండలంతో పాటు మరికొన్ని మండలాలను పూర్తిగా ఫ్యూచర్ సిటీలో కలపాలనే అంశాన్ని ప్రస్తావించినందుకు గాను సబితా ఇంద్రారెడ్డి,కి కృతజ్ఞతలు తెలియజేసిన జేపీసీ నాయకులు.సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ మీ అభిప్రాయమే నా అభిప్రాయమని నా సంపూర్ణ మద్దతుంటుందని తెలిజేస్తూ మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలిపే వరకు మీతో పోరాటానికి నేను సిద్ధం అలాగే ఇ విషయంపై ప్రభుత్వానికి లేఖ రాస్తానని అన్నారు.కార్యక్రమంలో మహేశ్వరం మండల అఖిలపక్షం నాయకులు మేధావులు తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా భరత్ సింగ్ 94 వ వర్థంతి



**అక్షర విజేత సిద్ధిపేట**

1931 మార్చి 23 తారీకున బ్రిటిష్ సామ్రాజ్యవాద ప్రభుత్వం సోషలిస్టు విప్లవకారులైన భగత్ సింగ్ సుఖ్ దేవ్ రాజ్ గురు లను లాహెూర్ లో ఉరితీసి నేటికీ 94 సంవత్సరాలు అవుతున్నది.బ్రిటిష్ సామ్రాజ్యవాద వలస పరిపాలనతో సహా దేశంలో జరిగే భూస్వామ్య ,పెట్టుబడిదారీ దోపిడి ని నిర్మూలించినప్పుడే అన్ని రకాల పీడనలకు అంతం పలికినప్పుడే భారత ప్రజలకు నిజమైన స్వేచ్ఛ లభిస్తుందని దోపిడి అసమానతలు లేని సోషలిస్టు రాజ్యమే తన విప్లవ లక్ష్యమని ప్రకటించిన షాహిద్ భగత్ సింగ్ విప్లవస్ఫూర్తిని కొనసాగించడమే అమరవీరులకు నిజమైన నివాళులు అర్పించడం అవుతుంది అని అన్నారు. ఈ సందర్భంలో 25 మార్చి సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో జరిగే తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి మెదక్ జిల్లా మహా సభల కరపత్రం విడుదల చేయడం జరిగింది.ఎందరో త్యాగధనుల లక్ష్యాలు నెరవేరాలంటే మన ప్రజాస్వామ్య తెలంగాణకై పోరాడాలి ఆ దిశగా ఐక్యమవుదాం ఈ సందర్భంలో ఉమ్మడి మెదక్ జిల్లా మహాసభలను విజయవంతం చేద్దామని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో టి పీ ఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ జి, సత్తయ్య , డి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బి. చంద్రభాను, టీపీఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగిటి నరసింహులు, సి ఎల్ సీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె శ్రీనివాస్, డిటిఎఫ్ మల్లయ్య, డిటిఎఫ్ నర్సింలు, పి.డి.ఎం జిల్లా కన్వీనర్ కె దుర్గారాములు, ఉపాధ్యాయులు నర్సింలు, భాస్కర్ పాల్గొన్నారు.



## బిల్డర్ నిర్లక్ష్యం తో వ్యక్తి మృతి



**అక్షర విజేత, దుండిగల్ :**

నిర్మాణంలో ఉన్న భవనం లిఫ్ట్ గుంతలో పడి వ్యక్తి మృతి దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బౌరంపేట్ సింహపురి కాలనీ, లహరి గ్రీన్ పార్క్ రోడ్ లో నిర్మాణంలో ఉన్న భవనం ప్లాట్ నంబర్ 466 నిన్న రాత్రి రాంపాల్ కుసువహ (25) సంవత్సరాల లలిత్పూర్ జిల్లా ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కి చెందిన వ్యక్తి ప్రమాదవశాత్తు నిర్మాణంలో ఉన్న నాలుగో ఫ్లోర్లో లిఫ్ట్ గుంతలో పడి తలకు రక్త గాయమై మరణించెను. తనతో పాటు పనిచేసేవారు ఆదివారం ఉదయం 9 గంటలకు వచ్చి చూడగా మరణించాడు వ్యక్తి నాలుగు నెలల క్రితం సెంట్రింగ్ లేబర్గా ఇక్కడికి వచ్చి పని చేస్తున్నాడు. అతనికి వివాహం కాలేదు తల్లి తండ్రి లేరు. అతని సోదరుడు బోరబండలో నివాసం ఉంటాడు అతని ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసి మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి శివ పరీక్ష నిమిత్తం తరలించడం జరిగింది. బిల్డర్ నిర్లక్ష్యం వల్లే ఈ మరణం సంభవించిందని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాము అని పోలీస్ సిబ్బంది తెలిపారు పూర్తి వివరాలు తెలియాల్సివుంది

## ఉపాధ్యాయుడు మధుకు డాక్టరేట్ అవార్డు




సిద్దిపేట జిల్లా,మర్కూక్ మండలం, శివార్ వెంకటాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు చల్లగుండ్ల మధు కు విద్యా సామాజిక సేవలకు గాను ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ జర్మనీ వారు డాక్టరేట్ అవార్డు ను ప్రదానం చేశారు.మార్చ్ 23 శనివారం తమిళనాడు లోని,పాండిచ్చేరిలో షెన్ బగ హెూటల్ అండ్ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన ఒక కార్యక్రమం లో యునైటెడ్ నేషన్ ఇంటర్నేషనల్ పీస్ కౌన్సిల్ చీఫ్ డైరెక్టర్ డా.ప్రభు రాజేంద్రన్,రిజిస్టార్ డా.గోపి కన్నన్, ప్రెసిడెంట్ వైభవ్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ మైసూర్ డాక్టర్ అంబికా నజరేత్ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ సాంస్క్రిట్ ఏన్షియంట్ యోగ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ చెల్లదురై,చైర్మన్ ఆఫ్ సివోనా హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ కోయంబత్తూర్ డాక్టర్ లక్ష్మికాంతన్,నేషనల్ ప్రెసిడెంట్ నేషనల్ రైట్స్ ఆర్గనైజేషన్ డాక్టర్ ఖదీర్వెల్ ,డా.కిమ్ ,సురేష్ బాబు, దేవేంద్రన్,కర్ణాటక ఫిల్మ్ డైరెక్టర్ అశ్వత్,వెంకటరత్నం మొదలగు వారు పాల్గొన్నారు. డాక్టరేట్ అవార్డు పొందిన మధును పిఆర్ టియు మర్కూక్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ శ్రీనివాసరావు తుమ్మ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూచిరెడ్డి, ఉపాధ్యాయులు కొత్త నరేందర్ రెడ్డి , ముత్తయ్య, సృజన,పద్మజ మరియు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## కుక్కునూరుపల్లి మండల విద్యార్థులకు ప్రశంస పత్రాలు, జ్ఞాపికలను అందజేసిన ఎంపీ రఘునందన్ రావు



**అక్షర విజేత గజ్వేల్:**

మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు జన్మదినం సందర్భంగా కుకునూరు పల్లి మండల స్థాయి టాలెంట్ టెస్ట్ పరీక్షలు బిజెపి,ఎంఆర్ఆర్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించారు.టాలెంట్ టెస్ట్ పరీక్షలు లో ప్రధమ,ద్వితీయ స్థానాల్లో వచ్చిన విద్యార్థులకు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు వారి నివాసంలో శాలువాతో సన్మానం చేసి సర్టిఫికెట్, మెమొంటోలను విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి కుకునూరుపల్లి మండల అధ్యక్షులు అనుమల సంపత్ రెడ్డి, గజ్వేల్ బిజెపి పట్టణ అధ్యక్షులు మనోహర్ యాదవ్, ఎంఆర్ఆర్ యువసేన అధ్యక్షులు సదానంద్ గౌడ్, కుకునూరుపల్లి మండల ప్రధాన కార్యదర్శి నాగరాజ్, మండల బిజెపి కోశాధికారి మల్లిపెద్ది రమేష్, ప్రధమ బహుమతి విద్యార్థులు హరిప్రియ రెడ్డి, ఐశ్వర్య,లోకేష్,అవంతి, ప్రవళిక,పల్లవి,ద్వితీయ బహుమతి విద్యార్థులు క్రాంతి కుమార్, నిఖిల్, వర్ష,శరణ్య,సాయి మనస్వీక, రాజేష్ చారి,చిన్న రాజు రాజయ్య, కాగిత బాలనర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న తోటి యువకులు



**అక్షర విజేత గజ్వేల్:**

జగదేవపూర్ మండలం లోని గొల్లపల్లి గ్రామానికి చెందిన కోడకండ్ల సాయి కిరణ్ పది రోజుల ఆత్మహత్య చేసుకోవడం జరిగింది విషయం తెలుసుకొని ఆదివారం అదే గ్రామానికి చెందిన తోటి యువకులు మండల ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ అసోసియేషన్ సభ్యులు బాధ్యత కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబ ానికి అండగా నిలిచి 27000/- రూపాయలు ,బియ్యం నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరితో కలిసిమెలిసి ఉండే సాయి కిరణ్ మృతి చెందడం చాలా బాధాకరమైన విషయం అన్నారు.భవిష్యత్తులో ఎలాంటి అవసరమున్నా సాయికిరణ్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.మనం సంపాదించిన దాంట్లో లేని తృప్తి ఇలాంటి సేవ చేయడంలోనే సంతృప్తి ఆనందం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ అధ్యక్షులు కేశిరెడ్డి రవీందర్ రెడ్డి, బిఎన్ఆర్ కేఎస్ జిల్లా అధ్యక్షులు నర్ర బిక్షపతి,కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి ,శ్రీధర్, శ్రీనివాస్ నర్సింలు,కనకయ్య,వెంకటేష్, నవీన్,కుమార్ స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకి దయాకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాల మహానాడు జిల్లా కమిటీ సభ్యులు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

ఎమ్మెల్సీగా ఎన్నికైన అద్దంకి దయాకర్ కు మాల మహానాడు వికారాబాద్ జిల్లా కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లో అద్దంకి దయాకర్ అన్న నివాసం లో వికారాబాద్ జిల్లా మాల మహానాడు కమిటీ సభ్యులు కలిసి అద్దంకి దయాకర్ ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు చౌడాపూర్ వెంకటేష్, ప్రధానకార్యదర్శి ఎనికే పల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బి. రాజు, జిల్లా అధికార ప్రతినిధి సైదుపల్లి రాములు, జిల్లా కోశాధికారి బి. రత్నం జిల్లా సలహాదారులు కే. అనంత రాములు, వసంత్ కుమార్, ప్రేమ్ కుమార్, సోషల్ మీడియా ఇంచార్జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పసి హృదయానికి జన హృదయుని ఆర్థిక భరోసా

### 8ఏళ్ల చిన్నారి గుండె ఆపరేషన్ చికిత్సకు 2లక్షల ఎల్ ఓసి అందజేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**అక్షర విజేత సిద్ధిపేట**



సిద్దిపేట పట్టణం లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కోతులు ఆడే నిరుపేద కుటుంబం రమేష్ లత ల కూతురు గుండె సమస్య రాగ గుండె ఆపరేషన్ చేయాలనీ వైద్యులు సూచించారు.ఆపరేషన్ కు చాలా ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పగా ఆర్థిక స్థోమత లేని నిరుపేద కుటుంబం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ని కలసి మా బిడ్డ ఆరోగ్యానికి అండగ నిలవాలని కోరారు.ఇందుకు హరీష్ రావు నిమ్స్ ఆసుపత్రి లో మాట్లాడి ఎల్ ఓసి కి అప్లై చేయాలని చెప్పారు.ఈ మేరకు సీఎం సహాయ నిది ఎల్ ఓసి 2 లక్షల రూపాయలు మంజూరు అయింది.మంజూరు పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.పసి హృదయనికి జన హృదయుడు ఆర్థిక భరోసా నీచ్చాడని కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు హరీష్ రావు కి ధన్యవాదములు తెలిపారు.

## బడి శిథిలం...సారూ,పిల్లలు జర పదిలం!

**అక్షరవిజేత మామడ:**



మండలంలోని బండల్ ఖానాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరింది.కాగా పాఠశాలలో అయిదవవ తరగతి వరకు ఇరవై అయిదు మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. పాఠశాల భవనం పాతబడటంతో వర్షాలు కురిసినప్పుడు భవనం కూలుతుందేమోనని విద్యార్థులు భయపడుతున్నారు.ప్రభుత్వం స్పందించి పాఠశాలకు నూతన భవనం మంజూరు చేయాలని కోరుతున్నారు.

## బోనాలకు హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్

**అక్షర విజేత,చొప్పదండి:**



చొప్పదండి పట్టణ కేంద్రంలో ఆదివారం రోజున మాదిగ కులస్తుల ఆద్వర్యంలో నిర్వహించిన పోచమ్మ బోనాలకు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ హాజరై అమ్మవారికి మొక్కులు సమర్పించడం జరిగింది

# గణపురం మండలంలో పలుఅభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు







**అక్షర విజేత, గణపురం:**

గణపురం మండలంలోని వివిధ గ్రామాల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. రూ.13.35 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకుశంకుస్థాపనలుచేశారు.లక్ష్మారెడ్డిపల్లి, బుర్రకాయలగూడెం గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.గణపురం గ్రామ పంచాయతీలోరూ.6,91,26,525 విలువైన జంబో చెక్కునుమహిళా సంఘాలకుఅందజేశారు.మహిళల ఆర్థిక సాధికారతకు ప్రజా ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. మునుపెన్నడూ లేనివిధంగా మొదటిసారి మహిళా సంఘాలకు రుణ భీమా,ప్రమాద భీమా పథకాన్ని ప్రవేశపెట్టింది ప్రజా ప్రభుత్వమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు.అభివృద్ధి పనులు మైలారం ఎస్సీ కాలనీలో రూ.9 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, రూ.300 లక్షలతో పీడబ్ల్యుడి రోడ్డు అయోధ్యపూర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.గాంధీనగర్ లో రూ.4 లక్షలతో సీసీ రోడ్డు, రూ.10 లక్షలతో మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ వయా స్మశానవాటిక వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన,కర్కపల్లి లో రూ.5 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకుశంకుస్థాపన,లక్ష్మారెడ్డిపల్లి లో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు, ఇందిరమ్మ ఇళ్లనిర్మాణపనులకుశంకుస్థాపన,గణపురం లో రూ.40.50 లక్షలతో ఎస్సీ కాలనీ మరో రూ.19.50 లక్షలతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.బుద్దారం లో రూ.72 లక్షలతో సైడ్ డ్రైనేజీ, రూ.200 లక్షలతో బుద్దారం నుండి పొట్టిగుట్ట వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనచేశారు.సీతారాంపూర్ లో రూ.15 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అప్పయ్యపల్లి లో రూ.10 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన, నగరంపల్లి లో రూ.10 లక్షలతోసీసీరోడ్లనిర్మాణ పనులకుశంకుస్థాపన,ధర్మారావుపేట లో రూ.5 లక్షలతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణపనులకుశంకుస్థాపన,పరుశురాంపల్లి లో రూ.5 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.వెంకటేశ్వర్లపల్లి లో రూ.5 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన,జంగుపల్లి లో రూ.5 లక్షలతో కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ, ఫ్లోరింగ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన,రవినగర్ లో రూ.5 లక్షలతో కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ నిర్మాణ పనులకుశంకుస్థాపన,బస్వరాజుపల్లి లో రూ.10 లక్షలతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన,చెల్పూరు లో రూ.10 లక్షలతో సీసీ రోడ్లు, రూ.10 లక్షలతో కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపనచేశారు.శంఖుస్థాపనల అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మారుమూల గ్రామాలు, పంచాయితీలు, తండాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ప్రజల ప్రతీ అవసరాన్ని తీర్చడమే ధ్యేయంగా ముందుకెళ్తున్నామని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందించేలా చూస్తానని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ప్రజా ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అనేక వినూత్న కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిందని తెలిపారు. ప్రజాపాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందించేలా చూస్తానని ఎమ్మెల్యే అన్నారు. బీసీ ఎస్సీ రిజర్వేషన్ బిల్లు ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన గంటన్నరలోపే సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటన చేసిచిత్తశుద్ధినిరూపించుకున్నారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చినహామీమేరకుఅన్నివర్గాలకు సమన్యాయం జరిగేలా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. ముఖ్యంగా జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజకీయంగా, ఆర్థికంగా జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించిన ప్రజా ప్రభుత్వం బీసీ కులగణన నిర్వహించి, బీసీ రిజర్వేషన్లను పెంచేలా అసెంబ్లీలోబిల్లుపెట్టిఆమోదింపజేయడం ద్వారా యావత్ బీసీ సమాజానికి సీఎం రేవంత్ రెడ్డి మేలు చేకూర్చాలని ఎమ్మెల్యే అన్నారు. మరోవైపు ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని ఆ వర్గ ప్రజల ఆకాంక్షలను గౌరవించి ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసి 30 ఏండ్ల కలను సాకారం చేశారని ఎమ్మెల్యే కొనియాడారు. ఒకే రోజు రెండు చారిత్రాత్మక బిల్లులను అసెంబ్లీ లో ప్రవేశ పెట్టడంతో పాటు ఉభయ సభలలో వాటిని ఆమోదించడం ద్వారా తెలంగాణ అసెంబ్లీ నిర్ణయాలు యావత్ భారతావనికే ఆదర్శంగా నిలుస్తాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. ప్రజల పక్షాన పనిచేస్తూ, ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ, అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని మరోసారి రుజువైందన్నారు. ఈ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమణ గౌడ్ దంపతుల సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న తాజా మాజీ జెడ్పిటిసి!,పబ్బ మహేష్ గుప్తా.!!



**అక్షర విజేత, శివంపేట.**

శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజా రమణా గౌడ్ దంపతుల సిల్వర్ జూబ్లీ వేడుకకుముఖ్య అతిథులుగా హాజరైనారు. అనంతరం రమణ గౌడ్ దంపతులకు 25వ సంవత్సర పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపి పూలబుకే ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు పబ్బమహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి స్పందన



**అక్షర విజేత,చొప్పదండి :**

చొప్పదండి పట్టణంలోని శ్రీకృష్ణ హాస్పిటల్ లో అమిరి శెట్టి కిషన్ స్మారక చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది ఈ మేరకు శ్రీకృష్ణ హాస్పిటల్ వైద్యులు సుమారు 300 మందికి పైగా వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు డాక్టర్ నరేందర్ సాయిని విద్యల ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు విద్యారంగంలో విశిష్ట సేవలను అందించి ఎందరో విద్యార్థులకు విద్యా గ్రంధాన్ని అందించిన అమిరిశెట్టి కిషన్ జ్ఞాపకార్థం సామాజిక సేవా కార్యక్రమాలను చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ గట్టు నరేష్ డాక్టర్ కార్తీక్ ప్రముఖ విద్యావేత్త పుస్తక రచయిత అమిరిశెట్టివసంత తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధప్రాతిపదికన విద్యుత్ మరమ్మత్తులు చేపట్టిన అధికారులను అభినందించిన శశిధర్ రెడ్డి



**అక్షరవిజేత,పాపన్నపేట**

గాలి, వాన ప్రకృతివైపరీత్యాల వల్ల పాపన్నపేట మండలంలో పలు గ్రామాల్లో నేల కూలినటువంటి విద్యుత్ స్తంభాలను క్షేత్రస్థాయిలో వెనువెంటనే యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులను చేసిన విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి, ఎస్సీ శంకర్ , డి ఈ చాంద్ బాషా, ఏ డి ఈ శ్రీనివాస్, ఎ ఈ నర్సింలు, క్షేత్రస్థాయి హెల్పర్లకు, లైన్మెన్లకు, లైన్ ఇన్స్పెక్టర్లకు,విద్యుత్ అధికారులకు మెదక్ మాజీ ఎమ్మెల్యే, విద్యుత్ నియంత్రణ రాష్ట్ర సలహామండలి సభ్యులు పట్లోళ్ల శశిధర్ రెడ్డి అభినందనలు తెలిపారు. రాబోయే ఈ ఎండాకాలంలో ఎట్టి పరిస్థితులలో సమ్మర్ స్పెషల్ క్యాంపును నిర్వహించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని మండలాల్లో ఈ ఎండాకాలంలో పెద్ద మొత్తంలో విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసి ప్రజల మన్ననలను పొందాలని శశిధర్ రెడ్డి సూచించారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**అక్షర విజేత, మోర్తాడ్ :**

మండలంలోని ఉప్పులూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఆర్మూర్ లైఫ్ హాస్పిటల్ ధన్వంతరి విజయ యాత్ర టు భాగంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన చుట్టుపక్క గ్రామాలు ప్రజలు ఆదివారం ఉచిత వైద్య శిబిరానికి తరలివచ్చారు. ఈ వైద్య శిబిరానికి డాక్టర్ భాను డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ స్రవంతి రెడ్డి ప్రజలకు వైద్య సేవ అందించి 210 మందికి పరీక్షించి ఉచిత మందులు పంపిణీ చేశారు 30 మందికి మెదిగిన చికిత్స నిమిత్తం సిఫారసు చేశారు ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రేగుంట దేవేందర్ మురళి చిన్నారెడ్డి బోనగిరి లక్ష్మణ్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## నూతన గ్రంధాలయం కోసం స్థల పరిశీలన



**అక్షర విజేత నందిపేట్ :**

నిజామాబాద్ జిల్లా డొంకేశ్వర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించే గ్రంధాలయం కోసం ఈరోజు కాంగ్రెస్ నాయకులతో కలిసి గ్రంధాలయ చైర్మన్ అంతి రెడ్డి రాజారెడ్డి స్థలము పరిశీలించారు పాటకుల ను దృష్టిలో ఉంచుకొని అతి తొందరలో నిర్మాణం చేపడుతం అని చెప్పారు ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు భూమేష్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు భోజరెడ్డి, లోకహన్మాండ్లు, తదితరులు పాల్గొన్నారు.

## కమ్మర్ పల్లి పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా చింత హనుమంతు

**అక్షర విజేత, మోర్తాడ్.**

కమ్మర్పల్లి పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా చింత హనుమంతు సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పద్మశాలి సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవ ఎన్నుకున్నారు. అనంతరం మండలంలోని ఉప్లూర్ లో పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని డ్రా పద్ధతిలో ఎన్నుకున్నారు. ఆదివారం సంఘ భవనంలో రానున్న ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా జిందం రమేష్, ఉపాధ్యక్షులుగా ఎనుగందుల శైలేందర్, కార్యదర్శిగా జిందం మల్లేశ్వర్, కార్యవర్గ సభ్యులుగా యెనుగందుల శశిధర్, ద్యావరశెట్టి హన్మాండ్లు, దైవశెట్టిగా అంగరి రమేష్ లను డ్రా పద్ధతి ద్వారా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సంఘ సభ్యులు అభినందించారు. 2024-25 సంవత్సరానికిగాను సంఘం జమ, ఖర్చులను పరిశీలించారు. కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం సభ్యులు జిందం శ్రీనివాస్, నాగుల ప్రసాద్, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా వ్యక్తి మృతి

**అక్షర విజేత నందిపేట్:**



నిజామాబాదు జిల్లా నందిపేట్ మండల్ వెల్మల్ గ్రామానికి చెందిన సందుల చిన్నోళ్ల సాయిలు వయసు 51 సంవత్సరాలు తన యొక్క ట్రాక్టర్ను తీసుకొని లోకేశ్వరం లోని పంచగుడి దగ్గర తాను కౌలుకి చేస్తున్న పొలాన్ని కోతకు వెళ్తూ మార్గం మధ్యలో సిహెచ్ కొండూరు గ్రామంలో అడ్డుగా వచ్చిన గేదెను తప్పించబోయి ట్రాక్టర్ ని ఎడమవైపు తిప్పగా అదుపుతప్పి ట్రాక్టర్ మెయిన్ రోడ్డు పై నుండి కిందికి లోయలో పడిపోగా చిన్నోళ్ల సాయిల్ కి తలకి మరియు ఇతర చోట్ల గాయాలు కాగా చికిత్స నిమిత్తంనిజామాబాదు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ తాను మృతి చెందాడు, మృతుడి భార్య సంధుల విజయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై ఏం చిరంజీవి పేర్కొన్నారు.

# భగత్ సింగ్ 93వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు



**అక్షర విజేత గరిడేపల్లి**

మండల కేంద్రంలో ఎమ్మెస్ భవనంలో రానియిగూడెం గ్రామంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ పాల్గొని మాట్లాడుతూ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తి హర్షించదగ్గదని అన్నారు నా నెత్తురు కోనేరులో నవ లోకంలో వికసించును అని భగత్ సింగ్ భగత్ సింగ్ కి క్షమాభిక్షపెట్టిన తిరస్కరించి ముద్దాడుతూ బ్రిటిష్ వాళ్ల నుంచి మన దేశానికి స్వతంత్రం రావటమే నా ముఖ్య ఉద్దేశం అని అన్నారు క్షమాభిక్ష కోసం కొంతమంది దొంగ దేశభక్తులు ఉత్తరాలు పెట్టుకొని తైరవిల్లు చేసుకున్న భగత్ సింగ్ ఈ దేశంలో మతోన్మాదులు సామ్రాజ్యవాదులు అవకాశవాదులకు అవకాశం లేకుండా చేయాలని నిప్పులు చేరిన నిలువెత్తు నిదర్శనం భగత్ సింగ్ అని అన్నారు తెల్లదొరలు నన్ను చంపవచ్చు కానీ నా ఆలోచనలు చంపలేరు నా శరీరాన్ని నలిపివేలరు గాని నా ఆత్మను నలిపివేయలేరని అన్నారు అస్తమించిన బ్రిటిష్ సామ్రాజ్యానికి నిలువెత్తు నిదర్శనం భగత్ సింగ్ అని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య దోసపాటి బిక్షం

అంబటి బిక్షం బి శ్రీనివాస్ యానాల సోమయ్య రాయిరాల శ్రీనివాస్ మీసాల మట్టయ్య పఠాన్ మై బెల్లి మండల సైదులు నందిపాటి మట్టయ్య ఏనాల బిక్షమయ్య ఆకుల అరవిందు కామల్ల కిరణ్ మల్ల వెంకన్న చిలకపత్తి అరవింద్ సతీషు గుండెపు మట్టయ్య .రత్నాకర్. కడప జేమ్స్. జస్వంత్. జాషువా. అమరారపు విజయ్. పిడమర్తి విజయ్. కడప వెంకటేష్. అమరవరపు అభి. కడప ప్రవీణ్. మాతంగి రాకేష్. రత్నరాజు. పిట్ల ప్రమోద్ కుమార్.తదితరులు పాల్గొన్నారు

# మోర్తాడ్ లో భగత్ సింగ్ 94వ వర్ధంతి



**అక్షర విజేత, మోర్తాడ్.**

మోర్తాడ్ మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో సిపిఎం ఎం ఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా నాయకులు భగత్ సింగ్ 94వ వర్ధంతిని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశం కోసం త్యాగాలను గుర్తు చేసుకుంటూ చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం ఎల్ నాయకులు జి కిషన్ ఎస్ సురేష్ బి సత్తెమ్మ గురుకుల పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఇందిరా మహిళాశక్తి పథకంతో మహిళలకు ఆర్థిక ప్రగతి

- స్వయం సహాయక గ్రూప్ సభ్యులకు వడ్డీలేని రుణాలు...
- మహిళా మణులు ఆర్థికంగా ఎదిగేందుకు మార్గం సుగమం...
- రూ. 105 కోట్ల రుణాలు మంజూరు...
- బ్యాంకు లింకేజీ ద్వారా 533 కోట్లు రుణాలు మంజూరు చేసి 100 శాతం లక్ష్యం సాధన...
- శ్రీనిధి కింద 59 కోట్ల రుణాలు మంజూరు చేసి 100 శాతం లక్ష్యం పూర్తి...
- జిల్లాలో పలు యూనిట్ల స్థాపనతో వారి జీవితాల్లో వెలుగులు...






**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

మహిళామణులు ఆర్థికంగా బలపడేందుకు స్వయం సమృద్ధి సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ఇందిరా మహిళా శక్తి పథకానికి శ్రీకారం చుట్టింది. మహిళా సంఘాలలోని సభ్యులకు రుణాలు అందిస్తూ నిలదొక్కుకునేందుకు మార్గం సుగమం చేసింది. పలువురు మహిళలు జిల్లాలో వివిధ యూనిట్లు స్థాపించి విజయవంతంగా ముందుకు వెళ్తున్నారు.

**రుణాలు అందించి.. చేయూత ఇచ్చి..**

రాష్ట్రంలోని కోటి మంది మహిళా మణులను కోటీశ్వరులగా తీర్చిదిద్దాలనే మహోన్నత లక్ష్యంతో ఇందిరా మహిళాశక్తి పథకాన్ని ప్రజా ప్రభుత్వం రూపొందించి, దాదాపు లక్ష కోట్ల రుణాలు అందేలా చర్యలు తీసుకుంటుంది. మహిళా సంఘాలతో పట్టణాలలో, జిల్లాలో ప్రజా సంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో లాంచనంగా మూడు ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్లు ప్రారంభించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం, ఇల్లంతకుంట, ప్రభుత్వ మెడికల్ కళాశాలలో రూ. 3 లక్షల బ్యాంక్ రుణం అందజేసి, ఆయా చోట్ల ఏర్పాటు చేసిన క్యాంటీన్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్, మానకొండూర్, చొప్పదండి ఎంఎల్ఏ లు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూతో కలిసి ప్రారంభించి, పథకానికి జిల్లాలో శ్రీకారం చుట్టారు.

**విభిన్నమైన యూనిట్లు స్థాపించి..**

ఇందిరా మహిళాశక్తి కింద జిల్లాలోని ఆయా మండలాల్లో వివిధ యూనిట్లు ఏర్పాటు చేశారు. విభిన్నమైన వ్యాపార యూనిట్లు స్థాపించి ముందుకు




సాగుతున్నారు. డెయిరీ యూనిట్, కోల్డ్ ప్రెస్సింగ్ ఆయిల్ మిల్, మదర్ యూనిట్ (పెరటి కోళ్ల పెంపకం) కుట్టు మిషన్ కేంద్రం, బేకరీ, గిఫ్ట్ ఆర్టికల్స్, ఈవెంట్ మేనేజ్ మెంట్, మొబైల్ టిఫిన్ సెంటర్, చట్నీస్ అండ్ స్నాక్స్, మిల్లెట్స్ పౌడర్, రిటైల్ ఫిష్ ఔట్లెట్లు ఏర్పాటు చేసి, తమ వ్యాపారాలు చేస్తున్నారు. ఒక్కొకరికి వారి వ్యాపారాన్ని దృష్టిలో పెట్టుకొని రూ. లక్ష నుంచి రూ. పది లక్షల వరకు రుణాలు ఇవ్వగా, దిగ్విజయంగా ముందుకు సాగుతున్నారు. ఆర్థికంగా నిలదొక్కుకుని కుటుంబానికి అండగా నిలుస్తున్నారు.

**వివిధ యూనిట్లకు రూ. 105 కోట్ల రుణాలు మంజూరు**

వివిధ ఎంటర్ ప్రైజెస్ లు రూ. 100 కోట్ల 91 లక్షలతో మొత్తం 5,123 యూనిట్లు, పాడి గేదెల యూనిట్లు రూ. కోటి 57 లక్షలతో 185 యూనిట్లు, పెరటి కోళ్ల పెంపకం రూ. 93 లక్షలతో 621 యూనిట్లు, మదర్ యూనిట్స్ రూ.31 లక్షలతో 9 యూనిట్లు, మొబైల్ ఫిష్ ఔట్ లెట్ రూ. 10 లక్షలతో, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ రూ. 98 లక్షలతో 53 యూనిట్లు, మిల్క్ పార్లర్ రూ. 7.50 లక్షలతో మూడు యూనిట్లు, క్యాంటీన్ లు రూ. 8 లక్షలతో మూడు యూనిట్లు, రూ. 3 లక్షలతో ఈవెంట్ మేనేజ్మెంట్ యూనిట్ ఏర్పాటు చేశారు.

**కోడి పిల్లలు పెంచుతున్నాం..**
**ఆలూరి ప్రేమల, మదర్ యూనిట్ నిర్వాహకురాలు, గోపాల్ రావుపల్లె.**

ఇందిరా మహిళా శక్తి కింద రూ. లక్ష రుణం తీసుకున్న. దానితో మా వ్యవసాయ పొలం వద్ద ఉన్న షెడ్ లో పెరటి కోడి పిల్లలు తీసుకు వచ్చి పెంచుతున్నాము. ఒక్కో పిల్లను 35 రూపాయలకు కొనుగోలు చేసి, 45 రోజులపాటు పెంచి దానిని రూ.100 కు విక్రయిస్తున్నాము. వ్యాక్సిన్లు, దాణా ఇతర ఖర్చులు మినహా మాకు దాదాపు రూ. 30వేలకుపైగా మిగులుతున్నాయి.

**సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు..**
**టేకుమల్ల లక్ష్మి, మొబైల్ క్యాంటీన్ నిర్వాహకురాలు, తంగళ్ళపల్లి.**

నా పేరు టేకుమల్ల లక్ష్మి. మా మహిళా సంఘం పేరు శ్రీ సాయిరాం. నాకు మా సంఘం తరపున రూ. మూడు లక్షల రుణం ఇందిరా మహిళా శక్తి కింద అందింది. దీనితో మొబైల్ క్యాంటీన్ కొనుగోలు చేశాము. రద్దీ ఎక్కువ ఉన్న ప్రదేశాల్లో ఏర్పాటు చేసి మా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాము. నిర్వహణ, ఇతర ఖర్చులు పోను మాకు రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు ఆదాయం సమకూరుతుంది. మాకు రుణాలు అందించిన సీఎం రేవంత్ రెడ్డి, సహకరించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూకు కృతజ్ఞతలు.

**పాల ఉత్పత్తులతో ఆదాయం..**
**వంకాయల సరిత, డెయిరీ యూనిట్ నిర్వాహకురాలు, రుద్రవరం.**



రాష్ట్ర ప్రభుత్వం, వేములవాడ ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ చొరవ సహకారంతో నాకు రూ. రెండు లక్షల రుణాన్ని పొందాను. డెయిరీ యూనిట్ ను రుద్రవరంలో ఏర్పాటు చేసుకున్న. పాలు, పెరుగు ఇతర పదార్థాలు విక్రయిస్తున్న. నెలకు దాదాపు రూ. 15 వేల దాకా ఆదాయం వస్తుంది. నాకు అవకాశం కల్పించిన వేములవాడ ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ గారికి కృతజ్ఞతలు.

**మా కుటుంబానికి ఆర్థిక భరోసా..**
**పసికంటి రాజమణి, ఆయిల్ మిల్ నిర్వాహకురాలు సంకేపల్లి.**



రాష్ట్ర ప్రభుత్వం నాకు ఇందిరా మహిళా శక్తి కింద రూ. రెండు లక్షల రుణాన్ని పొందాను. సంకేపల్లిలో ఆయిల్ మిల్ ఏర్పాటు చేసుకున్న. నువ్వుల, పల్లి, ఇతర నూనె పదార్థాలు విక్రయిస్తున్న. కరెంటు బిల్, ఇతర ఖర్చులు పోను నెలకు రూ. 10 వేల దాకా ఆదాయం వస్తుంది. ఈ యూనిట్ ఏర్పాటు చేయడంతో నా కుటుంబానికి నా వంతుగా ఆర్థికంగా భరోసాగా నిలుస్తున్నాను. నాకు చేయూత నిచ్చిన వేములవాడ ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ కు ధన్యవాదాలు.

**ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా..**
**శేషాద్రి, డీఆర్డీఓ.**



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నాము. జిల్లాలోని ఆయా గ్రామాల్లో అర్హులైన మహిళలకు ఇందిరా మహిళా శక్తి కింద బ్యాంక్ ల నుంచి రుణాలు ఇప్పిస్తున్నాము.

**ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలి..**
**సందీప్ కుమార్ ఝూ, కలెక్టర్ రాజన్న సిరిసిల్ల.**



ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అర్హులైన మహిళలందరూ ఒక ప్రణాళిక తో, మార్కెట్ డిమాండ్ ననుసరించి ఈ పథకాన్ని వినియోగించుకొని ఆర్థికంగా బలపడాలి. కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ స్వయం సమృద్ధి సాధించాలి.

**మహిళలకు మంచి అవకాశం..**
**ఆది శ్రీనివాస్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎంఎల్ఏ.**

మహిళామణులు ఆర్థికంగా రాణించేలా.. వృద్ధిలోకి వచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తుంది. ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చాలా మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి.



